చర్లపల్లి పారిశ్రామికవాడలో విరిగిపోయి రోడ్డుపై పడిన చెట్టుకొమ్మలను తొలగిస్తున్న ఐలా సిబ్బంది

కాప్రా: సాయిరాంనగర్ సమీపంలోని నాలాలో వరద ఉధృతిని పరిశీలిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్ జలమయమైన కాలనీలో ఇంజినీరింగ్ అధికారులతో పర్యటిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

భారీ వర్షం..కాలనీలు జలమయం

- ఇబ్బందులు పడిన ప్రజలు,వాహనదారులు
- అప్రమత్తమైన అధికారులు
- సహాయక చర్యలు ముమ్మరం
- లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు,అధికారులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సూచన

మల్కాజిగిరిలో పారిశుధ్య కార్మికులకు సూచనలిస్తున్న మల్కాజిగిరి డీసీ రాజు

మేడ్చల్ రాఘవేంద్రనగర్ కాలనీలో నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్న మున్సిపాలిటీ సిబ్బంది

నాగారంలో ప్రధాన రోడ్డుపై ప్రహహిస్తున్న వర్షపు నీటి ఉధృతిని పరశీలిస్తున్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

చర్లపల్లి: కుషాయిగూడ డీమార్ట్ వద్ద డ్రైనేజీ పొంగిపొర్లుతున్న దృశ్యం

మల్కాజిగిరి పరిధి వినాయక్‌నగర్ డివిజన్ దీన్‌దయాళ్‌నగర్ కాలనీ రోడ్డు నంబర్ 4లో పారుతున్న వరద నీరు

నాచారంలో వరదనీటి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

కాప్రా, ఆగస్టు 20: భారీవర్షాలు కురస్తున్నందున కాలనీల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారుజామున కురిసిన వర్షాలకు జలమయమైన పలు ప్రాంతాలను, కాలనీలను ఎమ్మెల్యే స్థానికులు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు.కాప్రాడివిజన్ సాయిరాంనగర్‌లో జలమయమైన వీధులను, సమీపంలోని నాలా ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని అన్నారు. అధికారులు హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రజలకు సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచిం చారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు, అధికారులు పాల్గొన్నారు.కాప్రాలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం వేకువ జామున భారీ వర్షం కురిసింది.సాయిరాంనగర్, సాయిబాబానగర్, జమ్మిగడ్డ, హైటెన్షన్‌లైన్ రోడ్డు, సాకేత్‌కాలనీ, హెచ్‌బీకాలనీ, మల్లాపూర్ తదితర ప్రాంతాల్లో పలు వీధులు జలమయమయ్యాయి. జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పలు సహాయక చర్యలు ప్రారంభించి వరదనీటిని సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.మాన్‌సూన్ ఎమర్జెన్సీ బృందాల ద్వారా సహాయక చర్యలు చేపడుతున్నట్టు డీసీ ముకుందరెడ్డి తెలిపారు.

● **మల్కాజిగిరి:** వరదముంపు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ రాజు అన్నారు. మంగళవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్‌ల పరిధిలో భారీ వర్షం రావడంతో డీసీలు రాజు, శ్రీనివాస్ రెడ్డి, సునీతరాము యాదవ్, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి వరదముంపు కాలనీలను పరిశీలించి పారిశుధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీ రాజు మాట్లాడుతూ ఇప్పటికే డిజాస్టర్ మ్యానేజ్‌మెంట్ టీంలు సిద్ధంగా ఉన్నాయని,రోడ్లు, కాలనీలలోని మ్యాన్ హోల్స్‌ను తీయవద్దని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు సమచారం ఇస్తే అక్కడికి వచ్చి సమస్యను పరిష్కరిస్తారమని అన్నారు. వినాయక్‌నగర్ డివిజన్ దీన్‌దయాళ్‌నగర్ రోడ్డు నంబర్ నాలుగులో వరద నీటిలో వాహనాలు మునిగిపోయాయి. బాక్స్ డ్రైన్‌ల నిర్మాణాలతో వరదముంపు తీవ్రత కొంత తగ్గిందని డీసీ రాజు అన్నారు.

● **చర్లపల్లి:**చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో మంగళవారం ఉదయం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షంతో కుషాయిగూడ, పెద్ద చర్లపల్లి, ఆఫీసర్స్ కాలనీ, వెంకట్‌రెడ్డినగర్, మధుసూదన్‌రెడ్డి కాలనీ, అంబేద్కర్‌నగర్, నాగార్జుననగర్ కాలనీ, చక్రీపురం, మారుతినగర్, కృష్ణారెడ్డినగర్, సాయినగర్, శివసాయినగర్ ప్రాంతాల్లో ప్రధాన రోడ్లలతో పాటు అంతర్గత రహదారుల్లో వర్షం నీరు భారీగా నిలిచిపోవడంతో పాటు డ్రైనేజీలు పొంగిపొర్లడంతో వాహనదారులు, ప్రయాణికులు, స్థానికులు పలు ఇబ్బందులకు గురైయ్యారు. డివిజన్ పరిధిలోని సోనియాగాంధీనగర్, చర్లపల్లి పారిశ్రామికవాడలలో చెట్లు విరిగి రహదారులలో పడిపోవడంతో వెంట నే సర్కిల్ సిబ్బంది, ఐలా సిబ్బంది విరిగిపోయిన చెట్ల కొమ్మలను తొలగించారు. ముఖ్యంగా కుషాయిగూడ డీమార్ట్ వద్ద డ్రైనేజీలు పొంగిపొర్లడంతో లోతట్టు ప్రాంతాలలో భారీగా వర్షం నీరు చెరడంతో స్థానికులు పలు ఇబ్బందులకు గురైయ్యారు.అంబేద్కర్‌నగర్‌కు వెళ్లే రహదారిలో వర్షం,డ్రైనేజీ నీరు రోడ్లపైకి రావడంతో వాహనదారులు పలు ఇబ్బందులు పడ్డారు.సర్కిల్ జీహెచ్ఎంసీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది రహదారిలో నిలిచిపొయిన నీరును తొలగించారు.

● **ఉప్పల్:** వరదనీటి సమస్యలను తక్షణం పరిష్కరించా లని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారంలోని వరదనీటి ప్రాంతాలను కార్పొరేటర్ పరిశీలించారు. ఇందిరానగర్ ట్రంక్‌లైన్ క్లీన్ చేయకపోవడంతోనే సమస్యలు వస్తున్నాయని, మ్యాన్‌హోల్స్‌లో సీల్ట్ తొలగింపు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, చంద్రశేఖర్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.ఉప్పల్ ప్రాంతంలో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి.హబ్సిగూడ రవీంద్రనగర్ కాలనీలో మురుగునీరు రోడ్లపై చేరింది. ఉప్పల్ శేషసాయినగర్, చిలుకానగర్‌లోని మల్లికార్జున్‌నగర్ ప్రాంతాల్లో వరదనీరు చేరి, రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ మేరకుక జీహెచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

● **మల్లాపూర్:** తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ భవానీనగర్ కాలనీ, గ్రీన్ హిల్స్ కాలనీ, మర్రిగూడ కాలనీల్లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి,ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పర్యటించారు. నాలాల వద్ద వ్యర్థాలను తొలగించాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు.కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, కాలనీవాసులు పాల్గొన్నారు.

● **మేడ్చల్ కలెక్టరేట్:** నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో కురిసిన భారీ వర్షాలకు రాంపల్లి చౌరస్తా వద్ద ఉన్న కుమ్మరికుంట నుంచి భారీగా వరద రావడంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. మున్సిపల్ పరిధిలో చైర్మన్ చంద్రారెడ్డి, అధికారులు, పోలీసులు కాలనీల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించారు.

● **శామీర్‌పేట:** ఎడతెరిపి లేకుండా కురస్తున్న వర్షాలకు మేడ్చల్ పట్టణంలోని మార్కెట్ రోడ్లు, రాఘవేంద్రనగర్, కేఎల్ఆర్ తదితర కాలనీలో రోడ్లు, వీధుల్లో నీరు నిలిచిపోయింది. వాహనదారులు, పాదచారులు రోడ్లపై నడిచేందుకు ఇబ్బంది పడ్డారు. రాఘవేంద్రనగర్ కాలనీలో ఖాళీగా ఉన్న ప్లాట్లలో నీరు నిలిచిపోవడంతో చెరువును తలపించింది. ఆ నీటిని తొలగించేందుకు మున్సిపాలిటీ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.



దోమల వ్యాప్తిని నివారించాలి

ఉప్పల్ రింగ్‌రోడ్డులో దోమల నివారణపై అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న జోనల్ కమిషనర్

కాప్రా: ఎంటమాలజీవిభాగం ఆధ్వర్యంలో దోమల నిర్మూలన ర్యాలీలో పాల్గొన్న డీసీ ముకుందరెడ్డి, శానిటేషన్, ఎంటమాలజీ సిబ్బంది

కాప్రా/ఉప్పల్, ఆగస్టు 20: దోమల వ్యాప్తిని నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ పాటిల్ సూచించారు. ఉప్పల్‌లో వరల్డ్ మస్కిటో డే సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ రింగ్ రోడ్డులో భారీ మస్కిటో ఎయిర్ బెలూన్ ఏర్పాటును జడ్సీ ప్రారంభించారు.అదేవిధంగా కాప్రా సర్కిల్ నుంచి ఈసీఐఎల్ మీదుగా ఏఎస్‌రావునగర్ వరకు జరిగిన ర్యాలీని డీసీ ముకుందరెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు మస్కిటో బెలూన్ పలువురికి అవగాహన కల్పించేవిధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ఎంటమాలజీ ఏఈ, నాగార్జున, పీఓ దామోదర్ రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్,ఎంటమాలజీ సూపర్‌వైజర్లు, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండ

ఘట్‌కేసర్/శామీర్‌పేట/ కీసర, ఆగస్టు 20: ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల వైద్య ఖర్చులకు ఎంతో అండగా నిలుస్తుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కీసర మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోయిని నర్సింహులుకు రూ.60 వేలు, కోమిగోని వెంకటేశ్ రూ.5,000వేలు,ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ గ్రామానికి చెందినఎర్రోళ్ళ సోమన్న రూ.30.000,గోసుకొండ మహేష్ యాదవ్ రూ. 21.000వేలు, శామీర్‌పేట మండల కేంద్రానికి చెందిన సావిత్రికి రూ.30.000ల చొప్పున మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే వారికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నారాయణ, ఘట్‌కేసర్ పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మారెడ్డి,మాజీ వార్డు సభ్యుడు శ్రీనివాస్,సుదర్శన్,శరత్ గౌడ్,ఆశిష్‌రెడ్డి ,శామీర్‌పేట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సరసం మోహన్‌రెడ్డి, నాయకులు మహేందర్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

శామీర్‌పేట: సీఎంఆర్ఎఫ్ చెక్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

భూవివాదంలో
పలువురిపై కేసు

కుత్బుల్లాపూర్: భూవివాదంలో పలువురిపై కేసు నమోదు చేసిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. సీఐ విజయవర్ధన్ కథనంప్రకారం...జీడిమెట్ల గ్రామంలో సర్వే నం.350లో ఎకరా 25 గుంటల ప్రైవేట్ స్థలంలో ఉన్న ఫెన్సింగ్, షెడ్డు నిర్మాణాలను కూల్చివేసి ఆక్రమణకు గురి చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు సీసీ ఫుటేజీల ఆధారంగా గొరిగ బీరప్ప, బాలమల్లేశ్, లక్ష్మారెడ్డి, నర్సింహారెడ్డిలపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

PUBLIC NOTICE

General Public are hereby informed that my clients M/s. Sankalp Vaishno Infra, rep.by its Managing partner Guntur Jaya Prasad, R/o Hyderabad has entered into a Development Agreement in respect of all that land admeasuring Ac.7-00 guntas out of total land 11.18 guntas or 4.63 Hectors in Survey No. 14 situated at Konaipally Village, Medchal Mandal, Ranga Reddy District now Medchal Malkajgiri District and issuing this public notice calling for objections if any from anyone in respect of the property. If no objections are received within the period of seven days my client will be proceeding with development of the property and thereafter no claims of whatsoever be entertained by my client.

Sd/- **NITESH.K.**
ADVOCATES
DMR Law Chambers
#41, Ishaq Colony, AOC Centre,
Secunderabad. **Mob: 9885382222.**

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో సాంబిరెడ్డి

శామీర్‌పేట, ఆగస్టు 20: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డీఎల్‌పీవో సాంబిరెడ్డి,పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మూడుచింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, వీధుల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో మంగతాయరు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

మల్కాజిగిరి, ఆగస్టు 20: డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం వినాయక్‌నగర్‌లో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీలతో పాటు కొత్తగా బస్తీల్లో డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డికి కార్పొరేటర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన డ్రైనేజీని తొలగించి కాలనీలు, బస్తీల్లో కొత్తగా డ్రైనేజీ నిర్మించాలని కోరామన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

మల్కాజిగిరి/జవహర్‌నగర్ /మేడ్చల్/శామీర్‌పేట/రామంతాపూర్, ఆగస్టు 20: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను రామంతాపూర్,మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా,అల్వాల్‌లో, జవహర్‌నగర్‌లో కాంగ్రెస్ నేతలు నిర్వహించారు. ఉప్పల్‌లో కాంగ్రెస్ ఇన్‌చార్జీ మందమూల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో,మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోమారం రమణా రెడ్డి ఆధ్వర్యంలో, అల్వాల్‌లో కార్పొరేటర్ జితేంద్రనాథ్,జవహర్‌నగర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలోరాజీవ్ గాంధీ విగ్రహానికి,చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

జవహర్‌నగర్‌లోని రాంజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

పద్మశాలి సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన రాజ్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

మల్కాజిగిరి, ఆగస్టు 20: పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని మల్కాజిగిరి–హైదరాబాద్ శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడు అన్నారు. మంగళవారం మల్కాజిగిరి–హైదరాబాద్ శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన వల్లకాటి రాజ్‌కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బాలనర్సింహ, మధు, వీ శ్రీనివాస్, బీ నవీన్, ఎస్ శ్రీకాంత్, వెంకట కల్యాణ్, ప్రణవీ, వీ మధు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఏఆర్‌ను సందర్శించిన
ఎంఆర్‌సీఈ విద్యార్థులు

మేడ్చల్, ఆగస్టు 20 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులు మంగళవారం సోమాజిగూడ పారిశ్రామికవాడలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అమెచ్యూర్ రెడియో సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెచ్యూర్ రెడియోలు, అత్యవసర కమ్యూనికేషన్‌ల ప్రయోజనాల కోసం రెడియో ఫ్రీక్వెన్సీ స్పెక్ట్రమ్‌ను ఉయోగించడం తదితర విషయాలపై నిర్వాహకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, ఈసీఈ హెచ్‌వోడీ సంపత్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎన్ఐఏఆర్‌ను సందర్శించిన మల్లారెడ్డి విద్యార్థులు, అధ్యాపకులు

విద్యార్థులు ఎలక్ట్రానిక్స్‌పై పట్టు సాధించాలి

వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న మోసాజింగ్ కంపెనీ డైరెక్టర్ వికాస్ రెడ్డి, అధ్యాపకులు

మేడ్చల్, ఆగస్టు 20: విద్యార్థులు ఎలక్ట్రానిక్స్‌పై పట్టు సాధించాలని మోసాజింగ్ కంపెనీ డైరెక్టర్ వికాస్ రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్‌లో మంగళవారం పీసీబీ డిజైన్ అండ్ అప్లికేషన్స్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీబీ డిజైన్‌పై అవగాహన లేకుండా ఎలక్ట్రానిక్స్‌ను ఏమి చేయలేమన్నారు. పీసీబీపై అవగాహన పెంచుకొని, భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి గోపాల్ రెడ్డ, సీఈవో అభినవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ మేజర్ నారాయణ, స్టూడెంట్ ఆఫైర్స్ డీన్ రవి కుమార్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నాగరాజు నాయక్, రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

పీరుసాహెబ్ (ఫైల్)

పీర్జాదిగూడ, ఆగస్టు 20: వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. ...బోడుప్పల్ మణికంఠనగర్‌కాలనీలో నివాసం ఉంటున్న వడపల్లి పీరుసాహెబ్ (40) స్థానికంగా మేస్త్రీ పనిచేస్తున్నాడు. ఈనెల 5వ తేదీన ఉదయం ఇంటి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలులో ఉంటున్న తన తల్లి వద్దకు వెళ్తున్నాని చెప్పి వెళ్లాడు. అక్కడికి చేరుకోక తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు మంగళవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

PERSONAL SUMMONS
SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 &5)3
IN THE COURT OF THE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE AT JANGAON
O.S. No. 73 OF 2022
Between:-
Minikuri Nirmala ...Plaintiff
AND
Gadarla Narsi Reddy and another ...Defendants
To,
D2: Gadarla Venkat Reddy S/o Late Malla Reddy, Aged: 78 years, Occu: Rtd, Employee., R/o Plot. No.401, Sai Kiran Residence, Karthikeya Nagar, Nacharam, Hyderabad.
Whereas the Plaintiff has instituted as suit against you for you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 10th Day of September 2024 at 10-30 0' clock in the forenoon to answer the claim, and further you are hereby directed to file within 30 days of service of this summon a written statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense.
Take notice that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence. As per the orders of the Hon'ble Court the personal Notice issued by the Counsel for the Plaintiff
Dt: 18-8-2024, Jangaon
Sd/- **N. RAM MOHAN REDDY**
Advocate - Jangaon